కథ

# ధర్మరాజు మెత్తని పులి!

ఉమ, హైమవతి అక్క చెల్లెళ్ళు, ఉమ పెద్దది. ఉమకి ఇద్దరు కొడుకులు. హైమవతికి ఉన్న ఒక్క కూతురు స్వర్గస్థురాలయింది. తన మనవరాల్ని తనే సాకుతోంది. హైమ మనవరాలు చాలా తెలివైంది. ఏ విషయం తెలీకపోయినా సిగ్గుపడకుండా అడిగి మరీ తెలుసుకుంటుంది.

ఉమ, హైమ తమ నాన్నగారు కట్టిన ఇంట్లోనే ఉంటున్నారు. ఉమ అస్తమానూ తన కొడుకుల గొప్పతనం గురించి అదేపనిగా చెపుతూంటుంది. ఆవిడకు పెద్దకొడుకంటే చెపలేనంత ప్రేమ. బారసాల నాడు పెట్టిన పేరుకి ప్రాధాన్యత ఇవ్వకుండా "నా కొడుకు ధర్మరాజు" అంటూంటుంది. ఈమె పెద్దకొడుకు మంచి వ్యవహారకర్త. ఎవ్వర్నీ నొప్పించకుండా తన పని తను



చేసుకుపోగల సమర్థుడు.

ఓ సారి వాళ్ళకున్న ఆస్తిపాస్తులు పంపకం విషయం తన తల్లితో ప్రస్తావించాడు. వాళ్ళకున్న నాలుగెకరాల భూమిలో రెండెకరాలు మెట్ట భూమి తాను తీసుకుని మిగిలిన రెండెకరాల పల్లపు భూమి తన తమ్ముడికిచ్చేస్తానన్నాడు. ఇతను చెప్పిన ప్రకారమే పంపకాలు జరిగాయి.

ఉమ తన పెద్ద కొడుకు మంచి తనానికి పొంగిపోతూ, తన కొడుకు ధర్మరాజు అని చెపుతూ ఈ రోజుల్లో అంత ఖరీదైన పల్లపు భూమి తమ్ముడికి ఎవరైనా ఇచ్చేస్తారంటవా!" అంది

"అవును నిజమే" అంది, హైమ

* * *

ఉమ పెద్ద కోడలు, తన భర్తతో " తత్వమేమిటో నాకు తెలియటం లేదు బంగారం లాంటి పల్లపుభూమి పంచు కోకుండా ఎవరైనా తమ్ముడికి పూర్తిగా ఇచ్చేస్తారా!" అంది.

"నేను తర్వాత చెపుతాన్లే"

"అందరూ ఈ రాత్రి సమయంలో నిద్రపోయేవుంటారు మీరు చెప్పకపోతే నాకు నిద్రపట్టదు చెప్పండి" అంది.

"మన వాటాకి తీసుకున్న రెండెకరాల మెట్టభూమి పక్కనే ఓ పెద్ద ఫ్యాక్టరీ కడుతు న్నారు. వాళ్ళకి ఇంకాకొంత భూమి కావాలి అన్నారు కరణంగారు. అది వాళ్ళకి మంచి ధరకి అమ్మేస్తే చాలా డబ్బు వస్తుంది. అది ఏ బ్యాంక్‌లోనైనా వేస్తే, మన కడుపులో చల్ల కదలకుండా నెలనెలా వడ్డీ వస్తుంది. ఈ రోజుల్లో, పొలంలో వేసిన పంట చేతి కొచ్చేవరకూ నమ్మకం లేదు! అందుకని ఆ పల్లం భూమి మా తమ్ముడికిచ్చేసి ఈ మెట్ట తీసుకున్నాను అర్థమయిందా వెర్రి మొహమా!" అన్నాడు ఉమ పెద్దకొడుకు.

"అబ్బో నా పతి దేవుని తెలివే తెలివి!" అని మెచ్చుకుంది అతని భార్య.

అనుకోకుండా ఈ మాటలు విన్న హైమ, "అబ్బో! ఏమో అనుకున్నాను! తమ్ముడికి తవ్వి తలకెత్తుతూన్నట్లు అందర్నీ నమ్మించి, తన స్వార్థం చూసుకుంటున్న వీడు అఖండుడే! నా అక్క అమాయకురాలు! అస్తమానూ వీడ్ని ధర్మరాజు అంటుంది. ఓ విధంగా వీడు ధర్మరాజే! "ధర్మరాజు మెత్తని పులి" అనుకుంది.

* * *

ఉమ, తన చిన్న కొడుకుతో, "ఈ ఏడాది పంట ఇంటి కొచ్చే సమయంలో, ఆ పల్లపు భూమి నీకు ఇచ్చేశాడు, అన్నయ్య, న్యాయంగా అయితే సగం ధాన్యం వాడికిచ్చెయ్!" అంది.

ఈ మాటలు వినిన హైమ, పెద్దాడి స్వభావం పూర్తిగా తెలుసుకుందామని, "ఏమిట్రా! నాయనా! ఈ పంటలో సగం ధాన్యం తీసుకున్న తర్వాత ఆస్తి పంచుకోవ లసింది" అంది.

"పోన్లే! పిన్నీ నా ఐశ్వర్యమేమీ తరిగి పోదులే" అన్నాడు పెద్దకొడుకు. "ఆ విషయం నాకు తెలుసులే! ఆ మెట్ట భూమి అమ్మేస్తే నీ ఐశ్వర్యం పెరుగుతుందిలే" అని స్వగతంగా అనుకుంటూన్న సమయంలో, "అయినా నీవు పెద్దదానవు ధాన్యలక్ష్మి తీసుకోమంటూంటే వద్దనడం, "సిరి వస్తూంటే మోకాలు అడ్డుపెట్టినట్లువుంది, లక్ష్మీదేవిని నిర్లక్ష్యం చెయ్యకూడదు కదా! మా అమ్మతో చెప్పి నువ్వే ధాన్యం ఇప్పించు పిన్నీ!" అన్నాడు.

మొత్తం మీద, "లక్ష్మిని నిర్లక్ష్యం చెయ్యకూడదు" అంటూ, పెద్దల మెప్పు పొందుతూ, సగం ధాన్యం కూడా పొందాడు, పెద్దాడు.

"ధర్మరాజు మెత్తని పులి" అనుకుంది హైమ.

* * *

పెద్దకోడలు గర్భవతైంది. ఈమెకి అయిదో నెల వచ్చిన తరుణంలో ఉమకి జబ్బుచేసింది. అత్తగారికి సేవ చెయ్యలేకన్నాననీ పుట్టింటికి తొందరగా పంపిచెయ్యమనీ తన భర్తతో చెప్పింది.

ఈ విషయం మెల్లిగా తన పిన్నితో కదిపాడు. తన భార్యకి రాక రాక గర్భం వచ్చిందనీ, తమ ఊరు పల్లెటూరు అవం వలన వైద్య సదుపాయం సరిగా వుండదనీ తన తల్లి తొందర్లో మనవల్ని ఎత్తుకోవాలన్న కోరికతో తాను మాట్లాడుతున్నాననీ తన భార్యని పుట్టింటికి తొందరగా పంపితే మంచిదనీ ఆవిడతో చెప్పాడు.

అనారోగ్యంగా ఉన్న అత్తగారికి సేవ చెయ్యలేక కోడలు పుట్టింటికి వెళ్ళిపోతానంటోందనీ ఆమెకు వీడు తానతందానా అంటున్నాడనీ గ్రహించిన హైమ, "ధర్మరాజు మెత్తని పులి" అని మరొకసారి అనుకుంది.

కౌరవులు తమని అవమానించి,
ఉపేక్షా భావాన్ని చూపినందుకు ధర్మరాజుకి
కోపం వచ్చింది.
కాని స్థిరంగా ఉన్నాడు. ఇతని వలన కౌరవులకి
చావు ఎప్పుడు వస్తుందో తెలీదు. పైకి మెత్తగా
కనిపిస్తూ,
శత్రువులపై లంఘించే క్రూరుడని భావం.
ఈ మెత్తని పులి స్వభావం ఎలా కనిపిస్తుందో
సంజయుడు చెప్పాడు. ధృతరాష్ట్రుడే
పాండవులకు అన్యాయం చేశాడని లోకులు
అనుకునేంత వరకూ, ధర్మరాజు ఉలకడు,
పలకడు. ఏమీ ఎరగనట్లు అవ నాయకంగా
ఉంటాడని భావం!" అని హైమ వివరించింది

ధర్మరాజుగా పేరు సంపాదించిన, ఉమ పెద్దకొడుకు, తన భార్యని పుట్టింట్లో దిగపెట్టాడు.

* * *

ఓ రోజు సాయంకాలం స్కూలు నుంచి వచ్చిన హైమ మనవరాలు, ఆరోజు క్లాసులో భారతం పాఠం చెపుతూ "ధర్మరాజు మెత్తని పులి" అన్న పద్యం తన మాష్టారు వివరిస్తూన్నప్పుడు తెలుగు క్లాసు అయిపోయిందనీ దాని అర్థమేమిటనీ తన అమ్మమ్మని అడిగింది.

"తర్వాత క్లాసులో చెపుతార్లే!" అంది హైమ

"రెండ్రోజుల దాకా మళ్ళీ తెలుగు క్లాసు లేదనీ నువ్వు భారతంలో పద్యాలు చదువుతూంటావు కదా ఆ పద్యం యొక్క అర్థం ఇప్పుడే చెప్పు అంది ఆమె మనవరాలు.

"సరే! చెపుతాను విను! ఉద్యోగ పర్వంలో, తిక్కనగారు "ధర్మసూతి మెత్తని పులి" అన్నారు.

కౌరవులు తమని అవమానించి, ఉపేక్షా భావాన్ని చూపినందుకు ధర్మరాజుకి కోపం వచ్చింది. కాని స్థిరంగా ఉన్నాడు. ఇతని వలన కౌరవులకి చావు ఎప్పుడు వస్తుందో తెలీదు. పైకి మెత్తగా కనిపిస్తూ, శత్రువులపై లంఘించే క్రూరుడని భావం. ఈ మెత్తని పులి స్వభావం ఎలా కనిపిస్తుందో సంజయుడు చెప్పాడు. ధృతరాష్ట్రుడే పాండవులకు అన్యాయం చేశాడని లోకులు అనుకునేంత వరకూ, ధర్మరాజు ఉలకడు, పలకడు. ఏమీ ఎరగనట్లు అమాయకంగా ఉంటాడని భావం!" అని హైమ వివరించింది.

"చాలా బాగా చెప్పావ్ అమ్మమ్మా! అంటే ఈ రోజుల్లో, పైకి ఏమీ ఎరగనట్లుండి, తన పన్లు తాను చాకచక్యంగా చేసుకుపోయేవాళ్ళని "మెత్తని పులి" అనవచ్చు అనుకుంటాను. నువ్వు పెద్దగుగ్గాయివే! అటువంటి విషయాలు నాకేం తెలుస్తాయి చెప్పు!

"అవును పాపం! నీకేం తెలుస్తాయ్! అన్నట్లు పెద్ద అమ్మమ్మకి కూడా తెలియవ్ కదూ!".

1. ఆల్కలీ మెటల్స్‌లో ముఖ్యమైంది లిథియం. ఇది వాచీ●